



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
డిసెంబరు 9, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




300 వార్డులుగా

## జీహెచ్ఎంసీ

వార్డుల పునర్ నిర్ధారణకు
సర్కారు ఆమోదం.. ఉత్తర్వులు జారీ

అభ్యంతరాలు స్వీకరించనున్న
కమిషనర్.. నేడో, రేపో నోటిఫికేషన్?

ఎన్నికల టెన్షన్: ఓటమి భయంతో

## సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్య

పంచాయతీ ఎన్నికల వేళ విషాదాలు

ఓటమి భయంతో సంగారెడ్డి జిల్లాలో సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్య

ప్రచారం చేస్తూ గుండెపోటుతో
కుప్పకూలిన మహిళా వార్డు సభ్యురాలు

నిద్రలోనే గుండెపోటుతో మరో వార్డు అభ్యర్థి కన్నుమూత

ఎన్నికల కోడ్ ఉల్లంఘన..
బాండ్ పేపర్‌తో ప్రచారం చేస్తున్న అభ్యర్థిపై కేసు





అమెరికా మార్కెట్‌లో
భారత్ బియ్యం..
సుంకాలతో చెక్ : ట్రంప్

## ‘వందేమాతరం’పై
## నెహ్రూది విశ్వాస ఘాతం : ప్రధాని మోదీ

జిన్నా ఒత్తిడికి లొంగి వందేమాతరాన్ని కుదించి ముక్కలు చేశారని మోదీ ఆరోపణ

ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందని ముఖ్య చరణాలు తొలగించారని విమర్శ

సామాజిక సామరస్యమేనని చెప్పి బుజ్జగింపు రాజకీయాలు నడిపారని ఆరోపణ


వందేమాతరం గౌరవం తగ్గించడంతో చివరకు దేశం విభజనకు దారితీసిందని వ్యాఖ్య

గాంధీ కోరినా గీతానికి న్యాయం చేయలేదని మోదీ వ్యథ

వందేమాతరం స్వాతంత్ర్య పోరాటానికి శక్తినిచ్చిన మహామంత్రమని గుర్తుచేసిన ప్రధాని

150 ఏళ్ల వందేమాతరం వైభవాన్ని ప్రజలు తిరిగి తెలుసుకోవాలన్న ఆహ్వానం

ప్రతిపక్షాల దాడులు, విమర్శల మధ్యలో కూడా మోదీ ధీటుగా సమాధానాలు



2026 ఏడాదికి సెలవులు
### ఖరారు చేసిన
### తెలంగాణ ప్రభుత్వం

27 సాధారణ సెలవులు,
26 ఐచ్ఛిక సెలవులు

ఉత్తర్వులు జారీ చేసిన
ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి

భోగి మొదలు క్రిస్‌మస్ మరుసటి రోజు
వరకు 27 సాధారణ సెలవులు







# ప్రజాసేవే పరమావధిగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతూ



**అభివృద్ధి.. సేవా కార్యక్రమాల**

**నిత్య కృషివలుడు: ఉప్పల లింగస్వామి**

**వారి గెలుపుకు కృషి చేద్దాం...**

**గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం: ఎం.డి రహీం షరీఫ్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపూర్ గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజాసేవే పరమావధిగా, ప్రజల సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ నాయకులు ఉప్పల విజయలక్ష్మి – లింగస్వామిని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిపించాలని తెలిపారు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప్పల లింగస్వామి ప్రతి నిరుపేద కుటుంబంలో ఆపద వస్తే వారు ముందుండి చేసిన సేవలు, మన గ్రామంలో మన కండ్ల ముందు ఉన్న అత్యవసర అంబులెన్స్ సేవలు, యువతకు క్రీడా అవకాశాలను కల్పిస్తూ ఎన్నో క్రీడలను నిర్వహిస్తూ క్రీడ స్ఫూర్తి పొందిన నేలగా గుర్తింపు తెచ్చి, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు వృద్ధాప్య పెన్షన్లు, ఉచిత గ్యాస్ సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, ఉచిత విద్యుత్ వంటి పథకాలు గ్రామ ప్రజలకు వస్తున్నాయా.! లేదా..! అని ఇంటింటికి వెళ్లి అడిగిమరీ అందించిన ఘనత లింగస్వామి ది అని అన్నారు వారికి ఉన్న గ్రామ అభివృద్ధి పై, సామాజిక సేవా కార్యక్రమాల పట్ల తనకున్న పట్టుదలకు గ్రామ ప్రజలు ఈ ఎన్నికల్లో గ్రామ సర్పంచిగా ఉప్పల విజయలక్ష్మి ని గెలిపించాలని కోరారు మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్

# సంస్థాన్‌లో పారదర్శక పాలనే నా ధ్యేయం.. ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా



**మీ ఓటు మన గ్రామ భవిష్యత్తును నిర్ణయిస్తుంది - ఆలోచించి అభివృద్ధికి ఓటు వేయండి**

**ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా**

**అందేలా చేస్తా : ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపూర్ గ్రామంలో పారదర్శక పాలన కొనసాగుతుందని, గ్రామ పాలన ప్రజలకు జవాబుదారీగా నిర్ణయాల అమలుకు నేను బాధ్యత వహిస్తానని తెలిపారు. సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి – లింగస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నేర్లకంటి సత్యం గార్ల సహకారంతో మన గ్రామాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని మాకు కల్పించాలని తెలిపారు. గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొని సమర్థవంతమైన పాలనను అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానన్నారు. యువతని పెడదారి పట్టిస్తున్న డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలను గ్రామం నుంచి తరిమి వేస్తానని ప్రతి కుటుంబానికి హామీ ఇస్తున్నానని తెలిపారు. మీ అమూల్యమైన ఓటును మన గ్రామ భవిష్యత్తును నిర్ణయించేలా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు

# పదవి కోసం కాదు... మన గ్రామ ప్రగతి కోసం వస్తున్నాం...ఆశీర్వదించడి

**నా బలం.. బలహీనత... మన గ్రామ అభివృద్ధి**

**అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా**

**తాజ్ పూర్ సర్పంచ్ అభ్యర్థి ర్యాకల సంతోష- శ్రీనివాస్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తాజ్ పూర్ గ్రామ అభివృద్ధి కావాలన్నా సంకల్పంతో గత ఎన్నో సంవత్సరాలుగా గ్రామానికి కావాల్సిన మౌలిక వసతుల విషయంలో, పాఠశాలల బలోపేతంకై, నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్య కై, గ్రామ ఆలయాల, మసీదుల అభివృద్ధికి నిరుపేద కుటుంబాలకు నా వంతుగా చేసిన సేవలను గుర్తించుకున్న నా గ్రామ ప్రజలకు ఒకసారి గ్రామ సర్పంచిగా అవకాశం ఇస్తే ఇటు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు...నా ఆర్ ఎస్ కె ఫౌండేషన్ నుంచి మరెన్నో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో తాజ్ పూర్ గ్రామాన్ని ఉత్తమ ఆదర్శ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు




# ప్రజల ఆశీర్వాదంతో గ్రామాభివృద్ధిని సాధిస్తా

**తూప్రాన్ పేట భీఆర్ఎస్ అభ్యర్థి బక్కతట్ల రాధిక శ్రీశైలం యాదవ్**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 8 : ప్రజలు ఆశీర్వదించి సర్పంచుగా గెలిపిస్తే తూప్రాన్ పేట గ్రామాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని తూప్రాన్ పేట భీఆర్ఎస్ అభ్యర్థి బక్కతట్ల రాధిక శ్రీశైలం యాదవ్ అన్నారు. సోమవారం గ్రామంలో ప్రచారం నిర్వహించిన ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో ఉద్యోగాలు లేక ఎంతోమంది నిరుద్యోగులుగా ఉన్నారని వారిని స్థానిక పరిశ్రమలలో పరిశ్రమ యజమాన్యంతో మాట్లాడి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. గ్రామంలో ఎక్కడైతే సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణానికి నోచుకోలేదో అక్కడ అట్టి నిర్మాణాలు చేపడతానని తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో మహిళా సంఘ భవనాలు అసంపూర్ణంగా ఉన్నాయని వాటిని పూర్తి నిర్మాణం చేపట్టేలా చూస్తానని తెలిపారు. గ్రామంలో జాతీయ రహదారికి ఇరుపక్కల గ్రామం ఉండడంతో ఒకపక్క వాహనదారులకు మరోపక్క పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికే ఎన్నో ప్రమాదాలకు అది నిలయంగా మారిందని, అట్టి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. చుట్టూ పరిశ్రమలు ఉన్న ఇప్పటివరకు గ్రామానికి సి ఎస్ ఆర్ నిధులు వస్తున్నాయో రావటం లేదో గ్రామ ప్రజలకు అర్థం కావడం లేదని అన్నారు. కచ్చితంగా సి ఎస్ ఆర్ నిధులను గ్రామానికి తీసుకువచ్చి వాటి ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. గ్రామంలో ఎక్కడ ఉన్న సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు. ఆనాటి నుండి పాలకులు గ్రామ ప్రజల ఓట్లను దండుకుంటున్నారే తప్ప ఎవరు కూడా గ్రామ సమస్యలు తీర్చలేక పోవడం విశేషం అన్నారు. సమస్యలు తీరాలంటే ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలలో పాలుపంచుకునే నాయకుడు



ఈ గ్రామం ప్రజలు కోరుకుంటున్నారని, వారు అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా, రాష్ట్రంలోనే గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు. గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదిస్తారనే నమ్మకం కచ్చితంగా ఉందని అన్నారు. వారు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల భీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అల్మాస్పేట కృష్ణయ్య, మాజీ వార్డు సభ్యులు బక్కతట్ల లింగస్వామి, భీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దం రమేష్, కార్యదర్శి చంచల భరత్, బక్కతట్ల శ్రీకాంత్, బుజ్జి స్వామి, ఎర్ర శ్రీధర్, వంటల ప్రవీణ్,బక్కతట్ల లింగస్వామి, బొజ్జ అజయ్, మనేమ్మ, బుచ్చమ్మ, సందమ్మ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

**::: జెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 8 : ఎన్నికల్లో విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి అధికారులకు సూచించారు. పోలింగ్ ప్రక్రియలో పీవోలు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. సోమవారం రోజున రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు అధికారులు చేరుకోవాలని సూచించారు. చెక్ లిస్టు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించుకోవాలన్నారు. సీటింగ్ అరెంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ఓటరు ఓటు వేయవచ్చని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క “బ్యాలెట్ పత్రం” కూడా బయటకు వెళ్లకూడదన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలకు అవసరమైన సామాగ్రిని పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించి తిరిగి వాటిని స్ట్రాంగ్ రూమ్ లకు చేర్చడం వరకు ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత అని, వీరికి సహాయ ప్రిసైడింగ్ అధికారులు అవసరమైన చోట సహాయం అందిస్తారని, పోలింగ్ స్టేషన్లో జరిగే అన్ని కార్యక్రమాలు వీరి పర్యవేక్షణలోనే జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారులు కె. రాము, పి. నరేష్, ఎంపీడీఓ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హన్ని వైన్స్, పర్మిట్ రూము అనుమతిని వెంటనే రద్దు చేయాలి

**సిపిఎం మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్**




దేవరకొండ డిసెంబర్ 08 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్లో గల శ్రీ హాన్ని వైన్స్ పర్మిట్ రూము అనుమతిని రద్దు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనావాసాల మధ్య శ్రీ హాన్ని వైన్స్ పర్మిట్ రూము అనుమతిని వెంటనే రద్దు చేయాలని ఎక్సైజ్ శాఖ సిఐను కోరారు. జనావాసాల ప్రాంతాల్లో కాలనీ ప్రజలు ఈ పర్మిట్ రూమును వ్యతిరేకించినప్పటికీ ఎక్సైజ్ సీఐ రద్దుచేయకపోవడం పట్ల పలు అనుమానాలు లేవనెత్తుతున్నాయి. ఫంక్షన్ హాల్ బాలికల వసతి గృహాలు దేవాలయం ఓపెన్ జి మ్ ఉన్న ప్రాంతాలలో పర్మిట్ రూములో ఏర్పాటు చేయడం తగదని వారు తెలిపారు. కాలనీవాసులు గత ఐదారు రోజుల నుండి వ్యతిరేకించి ధర్నాలు చేపట్టిన ఎక్సైజ్ శాఖ సిఐ స్పందించకపోవడం గమనార్హం అని వారన్నారు. ఇప్పటికైనా స్పందించి శ్రీ హాన్ని వైన్స్ పర్మిట్ రూమ్ తో పాటు వైన్స్ ను కూడా తొలగించాలని ఆయన తెలిపారు. లేనియెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# డీజీసీఏ నోటీసులపై ఇండిగో స్పందన

**ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు**

**విమానాల రద్దుకు ప్రాథమికంగా ఐదు కారణాలు వెల్లడి**

**పూర్తిస్థాయి విశ్లేషణకు మరింత సమయం కావాలని వినతి**



విమాన సర్వీసుల అంతరాయంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) జారీ చేసిన షోకాజ్ నోటీసుకు ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో స్పందించింది. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నట్లు తెలిపింది. ఈ గందరగోళానికి దారితీసిన పూర్తి స్థాయి కారణాలను విశ్లేషించేందుకు తమకు మరింత సమయం కావాలని కోరింది. ఈ మేరకు సంస్థ సీఈవో, సీఓఓల సంతకాలతో కూడిన వివరణను డీజీసీఏకు సమర్పించింది. డిసెంబర్ ఆరంభంలో తమ విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం కలగడానికి ప్రాథమికంగా ఐదు అంశాలు కారణమని ఇండిగో తన నివేదికలో పేర్కొంది. స్వల్ప సాంకేతిక సమస్యలు, విమానాల షెడ్యూళ్లలో మార్పులు, ప్రతికూల వాతావరణం, విమానయాన వ్యవస్థలో పెరిగిన రద్దీ వంటివి తమ నెట్‌వర్క్‌పై ప్రభావం చూపాయని వివరించింది. వీటికి తోడు కొత్తగా అమల్లోకి వచ్చిన ‘ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ (ఎఫ్‌డీటీఎల్) ఫేజ్ II’ నిబంధనలు కూడా ఇబ్బందులకు ఒక కారణమని తెలిపింది. ఈ కారణాలన్నీ కలిసి తమ ఆన్-టైమ్ పనితీరును దెబ్బతీశాయని ఇండిగో పేర్కొంది. దీంతో నెట్‌వర్క్‌ను పునరుద్ధరించి, ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చేందుకు ‘నెట్‌వర్క్ రీబూట్’ లాంటి కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని, ఫలితంగా పెద్ద సంఖ్యలో విమానాలను రద్దు చేయాల్సి వచ్చిందని వివరించింది. ప్రస్తుతం పరిస్థితి సంక్లిష్టంగా ఉన్నందున, పూర్తి స్థాయి ‘రూట్ కాజ్ అనాలిసిస్’ (ఆర్‌సీఏ)చేయడానికి డీజీసీఏ నిబంధనల ప్రకారం 15 రోజుల గడువు ఇవ్వాలని కోరింది. విచారణ పూర్తయిన వెంటనే సమగ్ర నివేదిక సమర్పిస్తామని హామీ ఇచ్చింది.

# కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కింది

- కత్తెర గుర్తుకు ఓటేద్దాం బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిద్దాం
- సర్పంచ్ అభ్యర్థికి మద్దతు గా ప్రచారం
- బిఆర్ఎస్ నాయకుడు - ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి డిసెంబర్ 8 వార్త మిర్రర్ ప్రతినిధి:– కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేసి దాని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జిల్లెల్ల ప్రచారం లో భాగంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఘాటైన విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన భారీ హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అజ్ఞానం మరియు వైఫల్యానికి కారణమని పేర్కొన్నారు. ప్రజలు ఆశించిన అభివృద్ధి కనుమరుగైపోయిందని, రైతులు, యువత, మహిళలు ఎదురుచూస్తున్న సమస్యలకు పరిష్కారం కనిపించడం లేదని అన్నారు.అలాగే ఆయన, "ప్రజలు నమ్మిన ఆశలు కాంగ్రెస్ చేతుల్లో నెరవేరక, గ్రామాల స్థాయి వరకు అభివృద్ధి ఆగిపోయింది. ఖాళీ మాటలు చెప్పడం, నిజమైన పనులు చేయకపోవడం ఈ ప్రభుత్వ ప్రత్యేకత అయిపోయింది" అని ఆరోపించారు.సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పట్టపర్ల నీలిమ పండు గౌడ్ ను కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపిస్తే మీ జిల్లెల్ల గ్రామానికి 20 ఇండ్లను ఇచ్చే బాధ్యత నాదని అన్నారు. అదేవిధంగా విద్య,వైద్య ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు ఉన్న నేను మీ ముందు ఉంటానని కోరారు. గ్రామం అభివృద్ధి కావాలంటే బాధ్యతాయుతంగా పనిచేసే నాయకత్వం అవసరం. అందుకే మన అభ్యర్థికి మద్దతు ఇవ్వాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ రాజు, నరేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

# బార్ కౌన్సిల్ ఎన్నికల్లో రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు తీర్పు హర్షనీయం

### లాయర్స్ ఫోరం అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నరేష్ స్వామి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఎన్నికల్లో రిజర్వేషన్ పాలసీని పాటించాలని నేషనల్ లాయర్స్ సమత మరియు లాయర్స్ ఫోరంపర్ సోషల్ జస్టిస్ సంయుక్తంగా రిటన్ ఫైల్ చేయడం జరిగింది రిట్ నెంబర్ 34809/25 ఇందులో పిటిషనర్లు భారత రాజ్యాంగం రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించిన విధంగా న్యాయవాదులకు అత్యున్నత పరిపాలన వ్యవస్థ అయినా బార్ కౌన్సిల్స్ లో కూడా రిజర్వేషన్ పాలసీని అమలు చేయాలని హైకోర్టుని ఆశ్రయించడం జరిగింది పిటిషనర్ పద్మారావు అడ్వకేట్ నాగుల శ్రీనివాస్ యాదవ్ మరియు నర్రి స్వామి ఈ కేసును వాదించారు వీరి వాదనలు విన్న హైకోర్టు సానుకూలంగా స్పందిస్తూ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో కూడా రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయొచ్చు అని సూచించింది ఈ సందర్భంగా లాయర్స్ ఫోరంపర సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ మాట్లాడుతూ సుప్రీంకోర్టు బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని సూచించడం అర్షణయం అదేవిధంగా ఈరోజు హైకోర్టు మా లాయర్స్ ఫోరం రం ఫర్ సోషల్ జస్టిస్ తరపున పిటిషన్ వేస్తే సానుకూలంగా స్పందించి తీర్పునీయడం హర్షణయం అన్నారు రిజర్వేషన్లు అమలైన తర్వాతనే బార్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో నేషనల్ అడ్వకేట్ సమత అధ్యక్షుడు పద్మారావు, హైకోర్టు అడ్వకేట్ జాక్ నాగుల శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ ఎస్టీ బీసీల న్యాయజాక్ కృష్ణ స్వరూప్, మల్లేష్ యాదవ్, మహేష్ బాబు అనేకమందిన్యాయవాదులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ ఎన్నికలను అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





మిర్యాలగూడ డిసెంబర్ 8:–( వార్త మిర్రర్) గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అన్ని విభాగాలు, శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎటువంటి లోపాలు కనిపించిన వెంటనే సరిదిద్దుకొని పని చేయాలనీ నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఆమె శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎన్నికల పోలింగ్ సామాగ్రిని, పోస్టల్ బ్యాలెట్ పత్రాలను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. పోలింగ్ ఏర్పాట్లపై అధికారులతో వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామస్థాయి ఎన్నికలు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంటాయని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు క్రమబద్ధంగా, శాస్త్రీయ పద్ధతుల్లో ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన సామాగ్రి పంపిణీ ఆలస్యం లేకుండా నిర్వహించాలని, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, స్వీకరించే ప్రక్రియలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి స్పష్టమైన మార్గ దర్శకాలు ఇవ్వాలన్నారు. రిసీవింగ్ కేంద్రాలలో బ్యాలెట్ బాక్సులు స్వీకరణ సమయంలో ఏవైనా గందరగోళాలు ఏర్పడకుండా పటిష్ట నియంత్రణ చర్యలు తప్పనిసరని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిరంతరం ఉండాలని, ప్రవేశ, నిష్కరమణ ద్వారాల వద్ద క్యూలైన్ వ్యవస్థను అమలు చేయాలని, సీసీ కెమెరాలు ద్వారా కార్యకలాపాలు నిరంతరం పర్యవేక్షించే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రతి అధికారి తన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు. సమన్వయం, శీఘ్ర స్పందన, పారదర్శకత ఇవే ఎన్నికలకు విజయవంతమైన మూలాధారాలని స్పష్టంగా తెలిపారు. అదేవిధంగా తాగునీరు, విశ్రాంతి గదులు, పారిశుద్ధ వసతులు ,వైద్య సౌకర్యాలు ర్యాంపులు, లైటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. జడ్పీ సీఈఓ శ్రీనివాస్ రావు,జిల్లా పంచాయతీ రాజ్ అధికారి వెంకటయ్య, నల్గొండ ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్రెడ్డి, శాలిగౌరారం తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి లున్నారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపకుల భారీ ర్యాలీ




దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని కోరుతూ సోమవారం ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల నుంచి ర్యాలీగా బయలుదేరి పరిపాలనా భవన్ లో రిజిస్ట్రార్ ఆచార్య జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ఆచార్య జితెందర్ కుమార్ నాయక్ లను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఓయూ కు వస్తున్న ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డిని ఘనంగా స్వాగతిస్తామని ఈ సందర్భంగా ఓయూ అధ్యాపకులు ప్రకటించారు. గత ఏడాది కాలంగా ఓయూలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు విద్య, పరిశోధనల్లో ఘననీయమైన పురోగతి సాధించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఓయూను మరో వందేళ్ల పురోభివృద్ధి దిశగా గౌరవ ఉపకులపతి ఆచార్య కుమార్ నేతృత్వంలో తీసుకెళ్లేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని.... ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావటం ఓయూ చరిత్రలోనే గొప్ప విషయంగా అభివర్ణించారు. ఇప్పటికే అధ్యాపకులకు రావాల్సిన ఎరియర్స్ సహా చాలా సమస్యలను పరిష్కరించారని.... కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అమలు చేయటం ద్వారా తమ పదవీవిరమణ తర్వాత ఆర్థిక భద్రత ఉంటుందని వివరించారు. ఓయూను అంతర్జాతీయ విద్యాకేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి ఆకాంక్షకు అనుగుణంగా ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ నేతృత్వంలో ప్రతి ఒక్కరం భాగస్వాములం అవుతామని స్పష్టం చేశారు. 20 ఏళ్లుగా సీపీఎస్ లేకపోవటం వల్ల ఎంతో ఇబ్బంది ఎదుర్కొన్నామని... ప్రొఫెసర్ కుమార్ గారు చొరవ తీసుకుని అమలు చేయించాలని ఈ సందర్భంగా ఓయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పి. చంద్రశేఖర్, నిజాం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాసులు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం, యూజీసీ డీన్ ప్రొఫసర్ లావణ్య, ప్రొఫెసర్ మల్లేశం, ప్రొఫెసర్ వెంకట లక్ష్మి, డాక్టర్ కొండా నాగేశ్వర్ అభిప్రాయపడ్డారు. వినతి పత్రం స్వీకరించిన అనంతరం సెనెట్ హాల్లో అధ్యాపకులను ఉద్దేశించి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితెందర్ కుమార్ నాయక్ లు అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడారు. బోధన, బోధనేతర ఉద్యోగులు అడగక ముందే చాలా సమస్యలను ఉపకులపతి ఆచార్య కుమార్ పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎరియర్స్, సీఏఎస్, బోధన, బోధనేతర ఉద్యోగులకు పదోన్నతులు కల్పించారని వివరించారు. క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల్లో పురోగతి సాధించామని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఓయూ రూపురేఖలే మారబోతున్నాయని... భవిష్యత్తులోనూ ఓయూలో ప్రశాంత విద్య, పరిశోధన వాతారణం, సుహృదభావ వాతావరణాన్ని నిలకొల్పేందుకు ఉపకులపతి చొరవ చూపబోతున్నారని గుర్తు చేశారు. బోధన, పరిశోధనల్లో పురోగతిని వివరించారు. సీపీఎస్ సమస్య పరిష్కరించేందుకు వీసీ సానుకూలంగా ఉన్నారని... వీలైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓయూ అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విభిన్న ప్రతిభావంతులకు ఘన సత్కారం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో దివ్యాంగుల ప్రతిభను గుర్తిస్తూ విభిన్న ప్రతిభావంతులకు ఘన సత్కారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య హాజరయ్యారు. వివిధ రంగాల్లో రాణించిన దివ్యాంగులను ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ, సామాజిక, ఆర్థిక, సంస్కృతిక పరంగా వికలాంగులు ఎదగాలని వారు ఎదిగేందుకు ప్రోత్సహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో హెల్పింగ్ సొసైటీ అధ్యక్షులు సింగారం రమేష్ తదితరులు పాల్గొన్నారు



# ఆలోచించి పనిచేసే నాయకులకు ఓటేయాలి

### నిజమైన ప్రజా సేవకులను ఎన్నుకోవాలి

### వామపక్ష ప్రజాతంత్ర, లౌకిక శక్తుల అభ్యర్థులను గెలిపించాలి

### విలేకరుల సమావేశంలో జూలకంటి రంగారెడ్డి


మిర్యాలగూడ డిసెంబర్ 8:– (వార్త మిర్రర్) : స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి పని చేసే నాయకులకు ఓటు వేయాలని, నిజమైన ప్రజా సేవకులను ఎన్నుకోవాలని, వామపక్ష ప్రజాతంత్ర లోక శక్తుల అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తూ సమస్యల పరిష్కారం కోసం అధికారులు ప్రజాప్రతినిధులపై ఒత్తిడీ తీసుకొస్తూ గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడే నాయకులను ఎన్నుకోవాలన్నారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేసే ఆలోచన కేవలం వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తుల అభ్యర్థులకు మాత్రమే ఉంటుందని అలాంటి వారిని ప్రజాపతినిధులుగా ఎన్నుకుంటే సమస్యలు పరిష్కారం కావడంతో పాటు గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సమస్యలు నిర్వీర్యం కాకుండా గ్రామాల అభివృద్ధికి అవసరమైన సంక్షేమం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామాల ప్రతిష్ట పెంచే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎక్కువ చోట్ల ఒంటరిగానే పోటీ చేస్తున్నామని కొన్ని చోట్ల పొత్తులు పెట్టుకున్నామన్నారు. ప్రస్తుతం ప్రచారం సాగుతుందని ప్రజల నుండి సానుకూల వాతావరణం ఉందన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు గోవింద్ రెడ్డి, దయానంద్, సంపత్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడు అనిల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కార్యకర్త



కల్వకుర్తి, డిసెంబర్ 8 వార్త మిర్రర్ ప్రతినిధి:–కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తలసాని అనిల్ రెడ్డిని పార్టీ కార్యకర్త హరికృష్ణ మర్యాదపూర్వకం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరికృష్ణ ప్రాంతీయ రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి అభివృద్ధి కార్యక్రమాలపై అనిల్ రెడ్డి గారితో చర్చించారు.అనిల్ రెడ్డి పార్టీ కార్యకర్తల పాత్రను అభినందిస్తూ, గ్రామీణ స్థాయిలో ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. అలాగే పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసే యువ కార్యకర్తలను ప్రోత్సహిస్తామని తెలిపారు.

# ప్రతిష్టాత్మక గ్లోబల్ సమ్మిట్ 2047కు - డా. పైడి ఎల్లారెడ్డి రెడ్డికి ఆహ్వానం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 8...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 8,9 తేదీలలో హైదరాబాద్ లో నిర్వహించి ఉన్న తెలంగాణ రైసింగ్ విజన్ – 2047 గ్లోబల్ సమ్మేటికి హాజరు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఉత్తర్వులు సఫల ఆర్గానిక్ కంపెనీ సీఈఓ డా. పైడి ఎల్లారెడ్డి గారికి అందింది. 3 ట్రిలియన్ డాలర్లు ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొప్ప సంకల్పంతో తలపెట్టే ఈ కార్యక్రమంలో వివిధ దేశాల ప్రతినిధులతో పాటు దేశ ప్రధాని, కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ, వివిధ రాష్ట్రాల విపక్ష నేతలు, మేధావులు, శాస్త్రవేత్తలు హాజరు కానున్నారని కావునా ఈ బృహత్ కార్యక్రమంలో డా.ఎల్లారెడ్డి గారు కూడా భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆహ్వాన పత్రికలో పేర్కొన్నారు. దీనితో జిల్లా ప్రజలు.. కుటుంబసభ్యులు, కంపెనీ ప్రతిందులు,స్నేహితులు సంతోషం వ్యక్తం చేశారు ఇది కంపెనీకె గర్వకారణం పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకొని ప్రజా ప్రభుత్వానికి బహుమతిగా ఇవ్వాలి

**సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ దంపతులు**







మిర్యాలగూడ డిసెంబర్ 8:-( వార్త మిర్రర్) గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకోసం వేములపల్లి మండలంలోని పలు గ్రామాలలో ప్రచారంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, దామరచర్ల మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే సతీమణి బత్తుల మాధవి మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే తనయులు, యువ నాయకులు బత్తుల సాయి ప్రసన్న కుమార్ లు గడప గడపకు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ తమ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే, రైతు ప్రభుత్వం దేశంలో ఎన్నడూ లేని విధంగా రెండు లక్షల రుణ మాఫీ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అందుకే ప్రతీ పేద వాడికి సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళు ్ళ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మహిళా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం అందుకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సప్సిడీ, ఇందిరమ్మ చీరలు పంపిణీ, వడ్డీ లేని రుణాలు ఎలా అనేక సంక్షేమాలు తీసుకోచ్చిందన్నారు. ప్రతిఒక్కరం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకొని ప్రజా ప్రభుత్వానికి బహుమతిగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరగాలి

**ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం**

**రాయికల్ మండలంలో ఫ్లాగ్ మార్చ్.. రాయికల్ ఎస్ ఐ సుధీర్ రావు**




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 8 : గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛ వాతవరణంలో సాగేందుకోసం శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్, ఎస్పీ, జగిత్యాల జిల్లా ఆదేశాల మేరకు శ్రీ రఘు చందర్, డీస్పీ పర్యవేక్షణలో, శ్రీ సుధాకర్, సి ఐ సూచనల మేరకు రాయికల్ ఎస్సై ఆధ్వర్యంలో, జగిత్యాల రూరల్ ఎస్ ఐ ఉమాసాగర్, సారంగాపూర్ ఎస్ ఐ, 50 మంది సిబ్బంది తో భూపతిపూర్, రామాజీపేట్, అల్లిపూర్ గ్రామంలోని ప్రధాన కూడళ్ళు, పోలింగ్ కేంద్రాలలో విస్తృతంగా లిఫ్లాగ్ మార్చ్లి నిర్వహించి ప్రజల్లో భద్రతా భావాన్ని కల్పించారు. ఈ సందర్భంగా రాయికల్ ఎస్సై శ్రీ సుధీర్ రావు మాట్లాడుతూ–గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తిగా శాంతియుత వాతావరణంలో జరగడానికి అన్ని బందోబస్తు విధులు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నాము. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అందరూ స్వచ్ఛందంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఏలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరిగినా, సామాన్య ప్రజలకు ఇబ్బందులు ఏర్పడిన డయిల్ 100 కి ఫోన్ చేయగలరని తెలిపినారు .అలాగే ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా సాగేందుకు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం అమలు చేయాలని ఓయూలో ర్యాలీ






సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 8...దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని కోరుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల నుంచి ర్యాలీగా బయలుదేరి పరిపాలనా భవన్ లో రిజిస్ట్రార్ ఆచార్య జి.నరేష్ రెడ్డి, ఓఎస్డీ ఆచార్య జితెందర్ కుమార్ నాయక్ లను కలిసి వినతి పత్రం సమర్పించారు. 108 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డిని ఘనంగా స్వాగతిస్తామని ఈ సందర్భంగా ఓయూ అధ్యాపకులు ప్రకటించారు. గత ఏడాది కాలంగా ఓయూలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు విద్య, పరిశోధనల్లో ఘననీయమైన పురోగతి సాధించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఓయూను మరో వందేళ్ల పురోభివృద్ధి దిశగా గౌరవ ఉపకులపతి ఆచార్య కుమార్ నేతృత్వంలో తీసుకెళ్లేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని.... ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావటం ఓయూ చరిత్రలోనే గొప్ప విషయంగా అభివర్ణించారు. ఇప్పటికే అధ్యాపకులకు రావాల్సిన ఎరియర్స్ సహా చాలా సమస్యలను పరిష్కరించారని.... కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అమలు చేయటం ద్వారా తమ పదవీవిరమణ తర్వాత ఆర్థిక భద్రత ఉంటుందని వివరించారు. ఓయూను అంతర్జాతీయ విద్యాకేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి గారి ఆకాంక్షకు అనుగుణంగా... ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ నేతృత్వంలో ప్రతి ఒక్కరం భాగస్వాములం అవుతామని స్పష్టం చేశారు. 20 ఏళ్లుగా సీపీఎస్ లేకపోవటం వల్ల ఎంతో ఇబ్బంది ఎదుర్కొన్నామని... ప్రొఫెసర్ కుమార్ గారు చొరవ తీసుకుని అమలు చేయించాలని ఈ సందర్భంగా ఓయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పి. చంద్రశేఖర్, నిజాం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాసులు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం, యూజీసీ డీన్ ప్రొఫసర్ లావణ్య, ప్రొఫెసర్ మల్లేశం, ప్రొఫెసర్ వెంకట లక్ష్మి, డాక్టర్ కొండా నాగేశ్వర్ అభిప్రాయపడ్డారు. వినతి పత్రం స్వీకరించిన అనంతరం సెనెట్ హాల్లో అధ్యాపకులను ఉద్దేశించి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితెందర్ కుమార్ నాయక్ లు అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడారు. బోధన, బోధనేతర ఉద్యోగులు అడగక ముందే చాలా సమస్యలను ఉపకులపతి ఆచార్య కుమార్ గారు పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎరియర్స్, సీఏఎస్, బోధన, బోధనేతర ఉద్యోగులకు పదోన్నతులు కల్పించారని వివరించారు. క్యూఎస్ వరల్ట్ ర్యాంకింగ్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల్లో పురోగతి సాధించామని అన్నారు. ముఖ్యమంత్రి గారి పర్యటనలో ఓయూ రూపురేఖలే మారబోతున్నాయని... భవిష్యత్తులోనూ ఓయూలో ప్రశాంత విద్య, పరిశోధన వాతారణం, సుహృదభావ వాతావరణాన్ని నిలకొల్పేందుకు ఉపకులపతి చొరవ చూపబోతున్నారని గుర్తు చేశారు. బోధన, పరిశోధనల్లో పురోగతిని వివరించారు. సీపీఎస్ సమస్య పరిష్కరించేందుకు వీసీ సానుకూలంగా ఉన్నారని... వీలైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓయూ అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి కుంగ్‌ఫు డో పోటీలో పథకాలు సాధించిన అక్క- తమ్ముడు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 8 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో వీర కుంగుపు అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కూంగుపు డో ఛాంపియన్ షీప్ –2025 లో భాగంగా రాయికల్ పట్టణానికి చెందిన శ్రీమణికంఠ కంప్యూటర్స్ అండ్ మీసేవ నిర్వాహకుడు గంట్యాల ప్రవీణ్–లక్ష్మీశ్రీ దంపతుల కుమారుడు గంట్యాల హర్షిత్ స్వర్ణ పథకం, గంట్యాల హరిణి వెండి పథకాన్ని సాధించి అందరి ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా కుంగ్ ఫు డో మాస్టర్ కనుక ప్రభాకర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారం విద్యార్థుల కృషి ఈ విజయానికి కారణమని అభినందించారు.

## ఎన్ సీసీ ఉమెన్స్ వింగ్ జనరల్ సెక్రెటరీగా బిషప్ మడ్డెళ్ల ఎమ్మి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 8...నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ మహిళా విభాగానికి అత్యంత ప్రాముఖ్యమైన నియామకంగా బిషప్ మద్దే ళ్ళ ఎమ్మీ ని (ఎన్ సీసి) నేషనల్ వుమెన్స్ వింగ్ జనరల్ సెక్రటరీగా నియమించడం జరిగినది. ఈ సందర్భంగా బిషప్ . మద్దేళ్ళ. ఎమ్మీ ఎన్ సీసీ ఫౌం డర్ ప్రెసిడెంట్ రేవ్. డాక్టర్ సామ్ పాల్ కు, అలాగే నేషనల్ ఉపాధ్యక్షురాలు రేవ్. బ్రైటీ బ్యూలా కి ఈ ప్రతిష్టాత్మక అవకాశాన్ని ఇచ్చినందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. తన నియామకం సందర్భంగా ఆమె మాట్లాడుతూ: దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి మహిళ సాధికారత కోసం, వారి అభివృద్ధి, శ్రేయస్సు కోసం నేను నిబద్ధతతో, అంకితభావంతో సేవచేస్తానన్నారు. ఎన్ సీసీ మహిళా విభాగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎన్ సీసీ తరపున దేశవ్యాప్తంగా ఉన్న సభ్యులు ఈ నియామకంపై హర్షం వ్యక్తం చేస్తూ, ఆమె నాయకత్వంలో మహిళా సేవలు మరింత అభివృద్ధి చెందుతాయని అభిలషిస్తున్నానాని పేర్కొన్నారు.

## జాబ్ క్యాలెండర్ అమలు ఏమైందీ?

**ఫీజు రీఎంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు ఎప్పుడు విడుదల చేస్తారు.**

**బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగయ్య**




సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 8...అలవికాని ఆరు గ్యారంటీలతో యావత్ ప్రజానికాన్ని మోసగించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నయవంచనకు మారుపేరుగా ఖ్యాతి పొందిందని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగయ్య మండిపడ్డారు. రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోకపోవడం చేతగాని తనానికి నిదర్శనమన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులు ఉన్నత విద్య దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తొలి విడతలో కంచెల మధ్య ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చిన రేవంత్ రెడ్డి కబుర్లు చెప్పి వెళ్ళాడని ఎద్దేవా చేశారు. యూనివర్సిటీ డీపీఆర్ రూపకల్పనలో ఎందుకు విద్యార్థుల అభిప్రాయాలకు తీసుకోలేదని ప్రశ్నించారు. వర్సిటీ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు, నిధులు, అభివృద్ధి నమూనాను ప్రకటించాలని జంగయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, నాగేంద్రరావు,అవినాష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతానని తనను అందరూ ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలి

**దండు మల్కాపురం కాంగ్రెస్ అభ్యర్థి .. ఈడ్దుల మస్తాన్ బాబు యాదవ్**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 8 : తమ గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతానని తనను అందరూ ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిం చాలని చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈడ్దుల మస్తాన్ బాబు గ్రామ ప్రజలను కోరారు. సోమవారం దండు మల్కాపురం గ్రామంలో ప్రచారం నిర్వహించిన మస్తాన్ బాబు యాదవ్, మాట్లాడుతూ.. గ్రామంలో దళిత, బిసి,వెనుకబడిన తరగతుల చెందిన ఎన్నో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని,వారి పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మంజూరు చేయించి ఆదుకోవడం జరుగుతుందన్నారు.ఎంతోమంది చదువుకుని గ్రామంలో నిరుద్యోగులుగా మిగిలిపోయారని వారికి స్థానిక పరిశ్రమలలో ఉపాధి పథకాలు మంజూరు చేయిస్తానన్నారు.చాలా మందికి పక్క గృహాలు లేకపోవడంతో ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నారని అర్హులైన వారందరికీ పక్కా గృహాలు మంజూరు చేయించడానికి కృషి చేస్తానన్నారు.అర్హులైన వారందరికీ సామాజిక పెన్షన్లు,రేషన్ కార్డులు మంజూరు చేయిస్తానన్నారు.రైతులు వ్యవసాయం గిట్టుబాటు కాక ప్రతి ఏటా నష్టపోతున్నారని కమర్షియల్ పంటలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించి వారి అభ్యున్నతి కోసం పాటుపడతానన్నారు.గ్రామంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన చోట బోర్లు వేయించి మినీ ట్యాంకులు నిర్మించడం జరుగుతుంద న్నారు. గ్రామంలో అవసరమైనచోట మురికి కాలువలు,సీసీ రోడ్లు నిర్మించడం జరుగుతుందన్నారు.అందరికీ అందుబాటులో ఉండి కుల మతాలకు అతీతంగా గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కోసం అహర్నిశలు పాటు పడతానని అందరూ ఆశీర్వదించి తనను భారీ మెజారిటీతో సర్పంచుగా గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.